## క్లుప్తంగా

### పశువులకు రేడియం స్టిక్కర్లు



మహబూబాబాద్ రూరల్ : రోడ్డు ప్రమాదాలను నివారించేలా రూరల్ ఎస్సై రాంచరణ్ ఆధ్వర్యంలో కంబాలపల్లి, జమాండ్లపల్లిల తోపాటు కొన్ని తండాల్లో పశువులకు గురువారం రేడియం స్టిక్కర్లు వేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల్లో పశువులు మృతి చెందడం, వాహనదార్లు గాయపడడం లాంటివి నివారించేలా నూతన ప్రయోగం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నంద ఈరన్న, వార్డు కౌన్సిలర్ జ్యోత్స్న శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందజేత



మహబూబాబాద్ : జిల్లా కేంద్రానికి చెందిన ఐఆర్‌సీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావుల రవిచందర్‌రెడ్డి గోపాలపురం కాలనీకి చెందిన దివ్యాంగురాలు ఎం.స్వరూపకు గురువారం వీల్‌చైర్ అందజేశారు. ఈ సందర్భంగా ఐఆర్‌సీఎస్ జిల్లా చైర్మన్ పీవీ.ప్రసాద్ మాట్లాడారు. ప్రతిఒక్కరూ దివ్యాంగులకు చేయూత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ బి.నెహ్రూ, వెంకట్‌రెడ్డి, బాలు పాల్గొన్నారు.

### విద్యార్థులకు రాగిజావ పంపిణీ



దంతాలపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ సెకండరీ స్కూల్‌లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని నోడల్ హెచ్‌ఎం శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాగి జావ ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా ప్రభుత్వం రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### లేగదూడల పంపిణీ



కేసముద్రం : ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలోని 10 మంది రైతులకు శ్రీమహాలక్ష్మీ గోశాల ఆధ్వర్యంలో గురువారం లేగదూడలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలం యాకయ్య, తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

### మంత్రి పరామర్శ



పెద్దవంగర : మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన వేముల సోమక్క ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం పరామర్శించారు. తొలుత సోమక్క చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి ఆలయ కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య, సర్పంచ్ సల్దెండి మంజుల సుధాకర్, నాయకులు రాజు యదవ్, కృష్ణమూర్తి, శంకర్‌రావు, లింగాల రమేష్, హరీష్, శ్రీనివాస్, యాకన్న, అశోక్, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

**గూడూరు మండలంలో..**

గూడూరు : మండలానికి చెందిన పలు కుటుంబాలను ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ గురువారం పరామర్శించారు. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన నాగెల్లి సందీప్, అయోధ్యపురంలో పూజరి వీరస్వామి, శంకర్‌గౌడ్ తల్లి మృతి చెందగా పరామర్శించారు. అప్పరాజుపల్లిలో నాగులపాటి భద్రయ్య, నేరడపు జగదాంబ కుటుంబాలను మాజీ మంత్రి బలరాంనాయక్ పరామర్శించి సాయం అందజేశారు.

### చెత్తాచెదారం తొలగించాలి

గార్ల : నెల రోజులుగా పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టడంతో మండల కేంద్రంలోని చాపల మార్కెట్ రోడ్‌లోని సైడ్ కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు.

# గిరిజనులకు అన్యాయం

- కాంగ్రెస్ అనుబంధ ఆదివాసీ సెల్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్యనాయక్



నెల్లికుదురు : మాట్లాడుతున్న బెల్లయ్యనాయక్



కేసముద్రం : మాట్లాడుతున్న మురళీనాయక్

నెల్లికుదురు : బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక గిరిజనులకు తీరని అన్యాయం జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఆదివాసీ సెల్ రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ తెలిపారు. మండలంలోని తార్‌సింగ్‌బావి తండా శివారు భీమానాయక్ తండాలో ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పల్లెనిద్ర చేశారు. ఇంటింటికీ వెళ్లి గిరిజనుల సమస్యలపై అధ్యయనం చేశారు. అనంతరం గురువారం ఉదయం తండాలో ప్రజలను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బెల్లయ్యనాయక్ మాట్లాడారు. తండాను దత్తత తీసుకుని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ఊదరగొట్టిన సీఎం కేసీఆర్, మంత్రి దయాకరరావు, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తొకముడిచారని ఎద్దేవా చేశారు. తండాకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, సీసీ రోడ్లు, సాగు భూములకు పట్టాలు, కనీసం తాగునీరు కూడా అందించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి గిరిజనాభివృద్ధికి పాటుపడుతుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు గొల్లపెల్లి ప్రభాకర్‌గౌడ్, ఎదళ్ల యాదవరెడ్డి, వెంకటేశ్వర్లు, లింగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం : మండలంలోని భూక్యారాంతండా జీపీ శివారు క్యాంపు తండాలో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ నేత డాక్టర్ మురళీనాయక్ ఆధ్వర్యంలో పల్లెనిద్ర చేశారు. అనంతరం మురళీనాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, పార్టీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, టీపీసీసీ సభ్యుడు దస్రూనాయక్, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : మండలంలోని బొద్దుగొండ శివారు చిల్లగండితండాలో కాంగ్రెస్ నాయకులు పల్లెనిద్ర చేశారు. ప్రజాసమస్యలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కత్తి స్వామి, బీరం శ్రీపాల్‌రెడ్డి, యాకూబ్ పాషా, ఎలమందల శ్రీనివాస్, మండల మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రజాచైతన్యంతోనే గుణపాఠం



మాట్లాడుతున్న బలరాంనాయక్

మహబూబాబాద్ రూరల్ : ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పాలని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య శ్రేణులను కోరారు. జిల్లా కేంద్రంలోని బలరాంనాయక్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అభివృద్ధి చేశామని ఊదరగొడుతున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ వాస్తవానికి అప్పుల పాలు చేశారని విమర్శించారు. నేడు (శుక్రవారం) పార్టీ మానుకోట అర్బన్ కార్యాలయాన్ని టీపీసీసీ కో–చైర్మన్ పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే సీతక్క సహా పలువురు ప్రముఖులు హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజల సహకారంతో రానున్న ఎన్నికల్లో మానుకోట గడ్డపై పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నాయకుల మోసపూరిత పాలనను ప్రజలకు వివరించాలని శ్రేణులకు సూచించారు. సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న, ఎస్టీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు బానోత్ ప్రసాద్ నాయక్, జిల్లా సీనియర్ నాయకులు హారుణ్, జిల్లా నాయకులు రాంశెట్టి వీరేందర్, రియాజ్, వంశీనాయక్, ఇస్లావత్ రమేష్, భాస్కర్ నాయక్, తూళ్ల ప్రణయ్, భూక్య విజయ, స్వర్ణలత, వేల్పుల విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన అగ్రికల్చర్ విద్యార్థుల ప్రాజెక్టు వర్క్

గూడూరు : మండలంలోని బొద్దుగొండలో వరంగల్ వ్యవసాయ కళాశాల బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థుల ప్రాజెక్ట్ వర్క్ గురువారం ముగిసింది. విద్యార్థినులు అల్వియా మహవీన్, మౌనిక, పల్లవి, రమ్యశ్రీ, రోహిణి వారం రోజులపాటు గ్రామీణ వ్యవసాయ సాగు కృషి అనుభవంపై అధ్యయనం చేశారు. గురువారం గ్రామీణ వ్యవసాయ వాతావరణ మ్యాప్‌ను రంగులతో ఏర్పాటు చేయగా కేవీకే మల్యాల ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాలతి, శాస్త్రవేత్త కిశోర్, అసోసియేట్ ప్రొఫెసర్లు భార్గవి, మానస, అసోసియేట్ డీన్ డాక్టర్ బలరాం సమక్షంలో విద్యార్థినులు సాగుకు అవసరమైన వనరులు, వివిధ రకాల పంటలు, ప్రాధాన్యత ర్యాంకింగ్, వ్యవసాయ కాలచక్రం, టైమ్ లైన్, చపాతీ పటం గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీ గుర్రం కవిత వెంకన్న పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న గోపికృష్ణ

మహబూబాబాద్ : విద్యారంగంలోని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిబోయిన గోపికృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా గోపీకృష్ణ మాట్లాడారు. జీఓ నంబర్ 317ను, సీపీఎస్‌ను రద్దు చేయడంతోపాటు పీఆర్సీ వేసి ఐఆర్ ప్రకటించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బాలరాజు, నవత, తిరువెంకటాచార్యులు, యాకయ్య, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల సంఘం మహిళా కమిటీ ఎన్నిక

కురవి : సీరోలు మండల కేంద్రంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకుల సంఘం మహిళా కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ వివరాలు వెల్లడించారు. అధ్యక్షురాలిగా పుడతం పద్మ, ప్రధాన కార్యదర్శిగా అంగడి ఉప్పమ్మ, కోశాధికారిగా పుట్టబంతి మమత, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పేరం సుభద్ర, ఉపాధ్యక్షురాలిగా చర్లపల్లి రమాదేవి ఎన్నికైనట్లు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

కేసముద్రం : గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో రూ.5 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రావుల విజిత, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావుల రవిచందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, నాయకులు నరేటి సత్తయ్య, మల్లయ్య, దశరథం, శ్రీను, రామ్మూర్తి పాల్గొన్నారు.

## కమిటీ ఎన్నిక

మరిపెడ రూరల్ : గుండెపుడిలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా షేక్ ఫక్రుద్దీన్, ప్రధాన కార్యదర్శిగా బాదావత్ భద్రు, కోశాధికారిగా జాటోతు నరేష్ ఎన్నికయ్యారు. సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నీలం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడకండి.. ఆదుకుంటా..

- మంత్రి సత్యవతి రాథోడ్



స్రవంతిని ఓదార్చుతున్న మంత్రి సత్యవతి

మహబూబాబాద్ : అధైర్యపడవద్దని.. అన్ని విధాలుగా ఆదుకుంటానని నెల్లికుదురు మండలంలోని రాజులకొత్తపల్లికి చెందిన స్రవంతికి మంత్రి సత్యవతి రాథోడ్ భరోసా ఇచ్చారు. కారోనా సమయంలో భర్త ప్రసాద్, మామ చనిపోయి సుమారు రూ.15 లక్షలు ఖర్చై ఆర్థికంగా, సామాజికంగా చితికిపోయిన విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన స్రవంతి విషయం తెలుసుకుని తన క్యాంప్ కార్యాలయానికి మంత్రి గురువారం పిలిపించుకుని ఓదార్చారు. స్రవంతి పిల్లలకు గురుకుల పాఠశాలలో సీటు ఇప్పిస్తామని, గురుకులంలోనే స్రవంతికి ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. తక్షణ సాయంగా రూ.10 వేలు స్రవంతికి మంత్రి అందజేశారు.

## అన్ని వర్గాలకు అండగా ప్రభుత్వం

- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



మరిపెడ : చెక్కు అందజేస్తున్న రెడ్యానాయక్

మరిపెడ : సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్ తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మండల కేంద్రంలో గురువారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబీమా, రైతుబంధు, బీసీలకు రూ.లక్ష రుణాలు, తదితరాలు అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూర రవికుమార్, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

**గిరిజనుల ఆరాధ్యుడు సీఎం కేసీఆర్**

చిన్నగూడూరు : సీఎం కేసీఆర్‌ను గిరిజనుల ఆరాధ్యుడుగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ అభివర్ణించారు. మరిపెడ మండలంలోని ఎల్లారిగూడెం, జర్పులతండాను నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ ప్రజలు మండలంలోని ఉగ్గంపల్లిలోని నివాసంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావును కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలోని 500ల జనాభా కలిగిన 32 వందల గిరిజన తండాలు, మారుమూల పల్లెలను గ్రామ పంచాయతీలుగా ఉన్నతీకరించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు ఆయూబ్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు 'గృహలక్ష్మి' మంజూరు చేయాలి



గార్ల : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గార్ల : అర్హులకు షరతుల్లేకుండా గృహలక్ష్మి పథకాన్ని మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటివరకు కొత్తగా రేషన్‌కార్డులు ఇవ్వని క్రమంలో దరఖాస్తుదారులు రేషన్‌కార్డు కలిగి ఉండాలని నిబంధన పెట్టడం సరికాదన్నారు. గృహలక్ష్మి దరఖాస్తు కోసం గడువు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ జి.రవీందర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు మాలోత్ వెంకట్‌లాల్, సుజాత రామారావు, శంషాద్‌బేగం, సుందర్, తదితరులు పాల్గొన్నారు.

**న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో..**

ఎంపీడీఓ కార్యాలయంలో న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు, ఎంపీపీ శివాజీచౌహాన్ వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మనోహర్, వీరన్న, శ్రీను, మంగీలాల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

**సీపీఎం ఆధ్వర్యంలో..**

కురవి : గృహలక్ష్మి పథకం కింద అందించనున్న సాయాన్ని రూ.5 లక్షలకు పెంచాలని కోరుతూ సీపీఎం మండల కార్యదర్శి మలిడి కోటయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయా కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు మల్సూర్, మల్లయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

**సీపీఐ ఆధ్వర్యంలో..**

కేసముద్రం : అర్హులకు గృహలక్ష్మి పథకాన్ని మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సాంబశివుడికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి మంద భాసకర్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వడ్డెబోయిన లక్ష్మీనర్సయ్య, దాసరి లింగస్వామి, పిన్నోజు బాలాచారి, తదితరులు పాల్గొన్నారు.

**గడువు పెంచాలని..**

నర్సింహులపేట : గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు గడువు పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి వీరన్న ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ రమేష్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు బండపల్లి వెంకటేశ్వర్లు, పీవైఎల్ జిల్లా నాయకులు శ్రీనివాస్, పుల్లయ్య, వెంకన్న, రామనర్సయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**అక్రమంగా పట్టా.. చర్య తీసుకోండి**



నెల్లికుదురు : మండలంలోని నర్సింహులగూడెం గ్రామ శివారులోని తమ సొసైటీకి చెందిన 17 ఎకరాలను అక్రమంగా పట్టా చేయించుకున్న నమ్ముల భిక్షంపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సొసైటీ సభ్యులు, యాదవ కులస్తులు నర్సింహులగూడెం స్టేజీ వద్ద గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా నమ్ముల అనిల్, నారాయణ, గుట్టయ్య, ఐలయ్య, సురేష్ మాట్లాడారు. భిక్షం అధికారులతో కుమ్మక్కై తన పేరు మీద పట్టా చేయించుకుని యాదవ సంఘానికి చెందిన 60 కుటుంబాలను మోసగించాడని వాపోయారు. ఘటనా స్థలికి పోలీసులు చేరుకుని ఆందోళన విరమింపజేశారు.

**కుష్టువ్యాధి నివారణకు చర్యలు**

నెహ్రూసెంటర్: జిల్లాలో కుష్టువ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌ఓ అంబరీష అన్నారు. కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం–2023పై వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులకు గురువారం శిక్షణ ఇచ్చారు. డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ.. ఈ నెల 16నుంచి 31వ తేదీ వరకు కుష్టువ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని పీహెచ్‌సీకి పంపించాలని, వైద్యులు పరీక్షించి చికిత్స అందించాలని సూచించారు. కార్యక్రమంలో పీఓ లెప్రసీ డాక్టర్ బిందుశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ఉమాగౌరి, డీపీఎంఓ రవీందర్‌రావు, డిప్యూటీ డెమో కేవీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

**నేటి కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి**

దంతాలపల్లి : నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేడు (శుక్రవారం) తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గుగులోత్ మదన్ కోరారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన యువమోర్చా కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం యువతను విస్మరించిందని విమర్శించారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళీ, నాయకులు అల్లం సాయి, చింత శివకుమార్, రాణిరెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**రేపటి ధర్నాను..**

నర్సింహులపేట : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యూఎస్‌సీసీ ఆధ్వర్యంలో రేపు (శనివారం) జిల్లా కేంద్రంలో తలపెట్టిన ర్యాలీ, ధర్నాలను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. పీఆర్సీ వేయాలని, జూలై 1 నుంచి ఐఆర్ మంజూరు చేయాలని, బదిలీలు చేపట్టాలని, ఉద్యోగోన్నతులు కల్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు వేణుగోపాల్, క్రాంతికుమార్, యూటీఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు, ఇతర సంఘాల నాయకులు జి.వెంకట్రాం నర్సయ్య, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రంలోని బాయ్స్ హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో నాయకులు కొమిరె ఉప్పలయ్య, బసనబోయిన కృష్ణమూర్తి మాట్లాడారు. సమావేశంలో నాయకులు మీరా, శేషు, రమేష్, వేణుగోపాల్‌రెడ్డి, చంద్రమోహన్, కిషన్‌నాయక్, సరోజ, రాంనాయక్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ సభను..**

మహబూబాబాద్ అర్బన్ : రేపు (శనివారం) హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని టీఎస్‌యూపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి, జిల్లా కార్యదర్శి గోపు లక్ష్మీకాంత్ కోరారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలను ఆ సంఘం బృందం గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా రవి, లక్ష్మీకాంత్ మాట్లాడారు. సభకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రఫీక్, హరి, నాగరాజు, ఓంకార్, భాస్కర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

**క్రైస్తవులపై దాడులు విచారకరం**

మహబూబాబాద్ రూరల్: మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులు, స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హింసలు విచారకరమని బంజార పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు లాల్‌సింగ్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలం గుర్రాలగుట్టతండాలో గురువారం నిర్వహించిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. మణిపూర్ ఘటనలు చూస్తుంటే హృదయాలు చలించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో సంఘం సెక్రటరీలు లాలు, ఉపాధ్యక్షుడు నిరీక్షణకుమార్, పాస్టర్లు మంగిలాల్, జేమ్స్, బాలు, రాంసింగ్, బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

**బాలికలకు అవగాహన సదస్సు**

కురవి: మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం కై కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ షేర్ ఎన్‌జీఓ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా, బాలికలపై లైంగిక వేధింపులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ డి.వసుందర, సఖి ప్రతినిధి విజయ, తదితరులు పాల్గొన్నారు.

**తల్లిపాలతో రోగ నిరోధక శక్తి పెంపు**

గార్ల : తల్లిపాలు పట్టిస్తే పిల్లల్లో రోగ నిరోధక శక్తి, ఐక్యూ పెరుగుతాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.సంపూర్ణ తెలిపారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని మంగలితండా అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆమె హాజరై గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.లావణ్య, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు నీలాదేవి, రుక్కమ్మ, ఆశావర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

**నేటి నుంచి ఎమ్మెల్యే పర్యటన**

డోర్నకల్ : ఎమ్మెల్యే రెడ్యానాయక్ మండలంలో శుక్రవారం నుంచి పర్యటించనున్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయడంతోపాటు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. గ్రామాల్లోని సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపడతారు.

**వీఆర్‌ఏల సర్దుబాటు**

డోర్నకల్ : మండలంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్‌ఏలను వివిధ శాఖలకు బదిలీ చేసి గురువారం నియామక పత్రాలు అందించారు. మండలంలో 30 మంది వీఆర్‌ఏలుండగా వారిలో 60 ఏళ్లకుపైబడ్డ వ్యక్తులు ముగ్గురున్నారు. మిగతా 27 మందిలో ఐదుగురిని స్థానిక మున్సిపాల్టీలో వార్డు అధికారులుగా నియమించగా ఇద్దరిని ఇరిగేషన్ శాఖకు, ఒకరిని మిషన్ భగీరథకు, ఒకరిని వెటర్నరీ ఆస్పత్రికి కేటాయించారు. ముగ్గురిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెవెన్యూ శాఖకు కేటాయించగా మిగతా వారిని మహబూబాబాద్, కురవి, మరిపెడ రెవెన్యూ శాఖకు కేటాయించారు. నియామక పత్రాలు అందుకున్న వీఆర్‌ఏలు విధుల్లో చేరారు.

**విద్యుదాఘాతంతో గేదె మృతి**

కురవి : సీరోలు మండలం కాంపల్లి గ్రామంలో రైతు కన్నబోయిన ఐలయ్యకు చెందిన పాడిగేదె విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. బాధితుడి కథనం ప్రకారం.. గేదె గత సోమవారం మేత కోసం వెళ్లి తిరిగి రాలేదు. స్థానిక నాగుల కుంటకు ఆనుకుని ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తాకి కుంటలో పడి మృతి చెంది ఉండగా గుర్తించారు. పశు వైద్యాధికారులు పరిశీలించారు. అనంతరం గేదెను పూడ్చివేశారు.

**డీసీపీని డిస్మిస్ చేయాలి**

మహబూబాబాద్ అర్బన్ : విద్యార్థి సంఘాల నాయకులపై చేయి చేసుకున్న డీసీపీ ఎం.వెంకటేశ్వర్లును వెంటనే డిస్మిస్ చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెహమాన్, తదితరులపై డీసీపీ వెంకటేశ్వర్లు అకారణంగా దాడి చేశారని తెలిపారు. సమావేశంలో శ్రీను, రవి, మహేష్, బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

**సమస్యల నిలయాలుగా సంక్షేమ హాస్టళ్లు**

తొర్రూరు రూరల్ : జిల్లాలోని సంక్షేమ హాస్టళ్లు సమస్యలకు నిలయాలుగా తయారయ్యాయని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు తెలిపారు. మండలంలోని చెర్లపాలెంలోని బీసీ హాస్టల్‌ను సంఘం మండల కమిటీ బృందం గురువారం సందర్శించి సమస్యలను అధ్యయనం చేసింది. అనంతరం మధు మాట్లాడారు. మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ బిల్లులను పెంచాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి అమీర్, మహేష్, వినయ్, వాసు, వంశీ పాల్గొన్నారు.

## వీధిలైట్ల సమస్య పరిష్కరించండి

మహబూబాబాద్ : వీధిలైట్ల సమస్య పరిష్కరించాలని కోరుతూ సీడీఎంఏ పమేలా సత్పతికి స్థానిక మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌లోని కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం సీడీఎంఏకు సమస్యను రామ్మోహన్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, కౌన్సిలర్లు మార్నేని వెంకన్న, చిట్యాల జనార్దన్ పాల్గొన్నారు.

**గురుకులాల్లోని సమస్యలను..**

మహబూబాబాద్ అర్బన్ : సంక్షేమ గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆ సంస్థ కార్యదర్శి నవీన్ నికోలస్‌ను మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ కోరారు. హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో కార్యదర్శి నవీన్‌ను సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం గురుకులాల్లోని సమస్యలను కార్యదర్శికి వివరించారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫారాలు, ట్రంక్ పెట్టెలు, దుప్పట్లు అందించడంతోపాటు టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, జై భీమ్ సైనిక్ రాష్ట్ర కన్వీనర్ అసాది పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి రవికాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



కురవి : రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బలపాల గ్రామంలో రేషన్ డీలర్లు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముండ్ల ప్రమీల, ఉపసర్పంచ్ మొగిలిచర్ల లక్ష్మీనారాయణ, బీఆర్‌ఎస్ నాయకులు నామా సైదులు, బత్తుల వెంకన్న, బాలవర్ధన్, మదన్, జగదీష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

**బంజార తండాలో..**

మండలంలోని కందికొండ శివారు బంజార తండాను ప్రత్యేక పంచాయతీగా ప్రతిపాదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ తండాలో తండావాసులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు జవహర్‌లాల్, హక్యానాయక్, నందానాయక్, వీరన్న, వెంకన్న, మంగీలాల్, బీల్యా, రాములు పాల్గొన్నారు.